పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నేరేడ్‌మెట్ : గౌతంనగర్‌లో డెంగీపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్ : నాగారంలోని దాయరకుంట చెరువులో రసాయనాలు పిచికారీ చేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

నేరేడ్‌మెట్, జూలై 12 : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గౌతంనగర్ డివిజన్ యాదవ్‌నగర్ లోని సిద్ధార్థ హైస్కూల్ , జీహెచ్ఎంసీ ఎంటామాలజి ఆధ్వర్యంలో నిర్వహించిన డెంగీపై అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు మేకల రాముయాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో వాతావరణంలో మార్పుల నేపథ్యంలో దోమలు వృద్ధి చెందే నేపథ్యంలో వైద్య, జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎంటామాలజి ఏఈ వనజ వారి సబ్బంది, సిద్ధార్థ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆనంద్‌రావు, బీఆర్ఎస్ నాయకులు సిద్దిరాములు, కిట్టు, నర్సింగ్‌రావు, భిక్షపతి, నాగేశ్, బాచి పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 12 : పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ సాధ్యం అవుతుందని నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్‌పర్సన్లు కౌకుంట్ల చంద్రారెడ్డి, ప్రణీతా శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ 20వ వార్డులోని దాయరకుంట చెరువులో డ్రైడే లో భాగంగా ఆయిల్ బాల్స్, తెమోపాస్ స్ప్రే చేశారు. దమ్మాయిగూడలో చైర్‌పర్సన్ 18వ వార్డులో పర్యటించి, వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. మల్లే రియా, డెంగీ నివారణకు దోమలు వృద్ధి చెందే ప్రదేశాలైన ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు, నీటి తొట్లు, పాత టైర్లను ప్రతి శుక్రవారం శుభ్రం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్లు రాజేంద్రకుమార్, కౌన్సిలర్ అన్నంరాజు సుమిత్ర సురేశ్, మేనేజర్ చంద్రశేఖర్, డీఈఈ సుదర్శనం, రఘు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్ : దమ్మాయిగూడలో అవగాహన కల్పిస్తున్న చైర్‌పర్సన్ ప్రణీత

దోమల వ్యాప్తి నియంత్రించండి

కాప్రా, జూలై 12 : దోమల వ్యాప్తి నియంత్రణకు తమవంతు చర్యలు తీసుకోవాలని కాప్రా సర్కిల్ ఏఎంఓహెచ్ డాక్టర్ వెంకటరమణ అన్నారు. నాచారం పరిధిలోని కమలా మెమోరియల్ పాఠశాలలో శానిటేషన్ విభాగం సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కలిగించారు. మల్లాపూర్ వివేకానందనగర్ బస్తీదవాఖానను సందర్శించి మలేరియా, డెంగీ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపడ్తున్న కార్యక్రమాలకు దవాఖాన సిబ్బంది తమవంతు సహకారం అందించాలని వైద్యురాలు డాక్టర్ షర్మిలకు ఏఎంఓహెచ్ సూచించారు. కాప్రా సర్కిల్‌లో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామనీ, ఆయా కాలనీవాసులు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టే అవగాహన కార్యాక్రమాలకు హాజరై వ్యాధుల నుంచి రక్షణ పొందాలని డాక్టర్ వెంకటరమణ సూచించారు

కాప్రా : బస్తీ దవాఖాన డాక్టర్ షర్మిలతో మాట్లాడుతున్న ఏఎంఓహెచ్ డాక్టర్ వెంకటరమణ

ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

గౌతంనగర్ లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేటర్ మేకల సునిత రాముయాదవ్ శుక్రవారం రాత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మేకల రాము యాదవ్ ఉన్నారు.

- నేరేడ్‌మెట్

ఆరు గ్యారెంటీలు.. అమలు చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని సీపీఎం ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే వెంకన్న అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం డీసీ ఆంజనేయులు, పీఓ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వినోద, ఉప్పల్ సర్కిల్ సభ్యులు ఉపేందర్, వెంకటేశ్వర్లు, పద్మ, వెంకటేశ్, రవి, రామచంద్రం పాల్గొన్నారు.

- ఉప్పల్

ముక్కు మూసుకొని వెళ్లాల్సిన దుస్థితి..

మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డులో చెత్తను డంప్ చేయడంతో ముక్కు మూసుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటున్నదనని స్థానికులు, బాటసారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కీసర ప్రధాన చౌరస్తా నుంచి శామీర్‌పేట్ వెళ్లే రోడ్డులో చెత్తను పంచాయతీ వారు తొలగించాల్సి ఉన్నది. పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

- కీసర

ఓవర్‌హెడ్ రిజర్వాయర్..ఉప్పొంగింది

తాగునీరు గంటపాటు వృథాగా బయటకు పొంగి పొర్లింది.. వీధులగుండా ప్రవహించింది. ఈ ఘటన కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ కాలనీలో శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికులు, ప్రత్యక్ష్య సాక్షుల కథనం ప్రకారం సాయిబాబానగర్ రిజర్వాయర్‌కు నీటిని సప్లై చేసే వాల్వును రిజర్వాయర్ నిండిన వెంటనే సిబ్బంది కట్టివేయక పోవడంతో ఒక్కసారిగా రిజర్వాయర్‌పై నుంచి నీరు బయటకు రావడం ప్రారంభమైంది. అధికారులు, సిబ్బందికి సమాచార ఇచ్చినా.. సకాలంలో స్పందించలేదు. జలమండలి మేనేజర్ రోహిత్‌ను ఘటనపై వివరణ కోరగా ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

- కాప్రా

బీఆర్ఎస్ అండగా ఉంటుంది

చర్లపల్లి, జూలై 12 : బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీ వాసి అంబాదాస్ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి శుక్రవారం రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఏ రహీం, నాను, బాబీ పాల్గొన్నారు.

అంబాదాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి

లెప్రసీ బాధితులను ఆదుకోవాలి

జవహర్‌నగర్, జూలై 12: లెప్రసీ బాధితులను సహృదయంతో ఆదుకోవాలని ఎస్ఎల్ఏపీ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ మదర్‌థెరిసా కాలనీలో ఎన్‌టీపీసీ సహకారంతో ఎస్ఎల్ఏపీ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్, డివిజన్ అధ్యక్షుడు బూడిద వెంకటేశ్‌ఆధ్వర్యంలో 50 మందికి మెడికల్ కిట్లు, సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనసూయ, మంజుల, శివమ్మ పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహ రెడ్డి అన్నారు. కిష్టాపూర్ లోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తుడుం గణేశ్, కమిషనర్ నాగిరెడ్డి, ఈఈ జ్ఞానేశ్వర్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంచందర్, వార్డు అధికారి ప్రవీణ్, కళాశాల చైర్మన్ మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి, అధ్యాపకులు కృష్ణారెడ్డి, రాజు, ప్రేమ్‌చందర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

- మేడ్చల్

మేడ్చల్ : 23వ వార్డులో మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ కౌడె మహేశ్ , పాల్గొన్న వార్డు అధికారులు పవన్, మమత, ఆర్పీలు అనిత, బాలమణి, లావణ్య, సిబ్బంది

పచ్చదనం పెంపునకు కృషి చేయాలని నాగారం, దమ్మాయిగూడ చైర్‌పర్సన్‌లు కౌకుంట్ల చంద్రారెడ్డి, ప్రణీతాశ్రీకాంత్ గౌడ్ అన్నారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల పరిధిలో వన మహోత్సవం నిర్వహించారు. నాగారం మొక్కలను పంపిణీ చేయగా, దమ్మాయిగూడ డీఆర్‌సీ సెంటర్ వద్ద 525 మొక్కలు నాటారు.

నాగారం కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్ కుమార్, కౌన్సిలర్ బుద్దవరం తిరువెంగళ లక్ష్మి, మేనేజర్ చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజినీర్ సుదర్శనం, రఘు, దమ్మాయిగూడ కార్యక్రమంలో కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు నాను నాయక్, కొత్త హేమలత, వెంకటేశ్, రామారం శ్రీహరి గౌడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

- మేడ్చల్ కలెక్టరేట్

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజరావు తెలిపారు. రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో వన మహోత్సవం సందర్భంగా చిన్నారులు మొక్కలను నాటారు.

- కీసర

విద్యార్థి అదృశ్యం

మేడ్చల్, జూలై 12 : ఇంజినీరింగ్ విద్యార్థి అదృశ్యమైన ఘటన మేడ్చల్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సిద్దిపేట, దుబ్బాక మండలం పెద్దగుండవెల్లికి చెందిన భూపతి కుమారుడు వంశీ మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్నాడు. కళాశాల స్నేహితులతో కలిసి గదిఅద్దెకు తీసుకొని ఉంటున్నాడు. 11న సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో ఇంటికి వస్తున్న అని ఫోన్ చేసి, కుటుంబ సభ్యులకు చెప్పాడు. శుక్రవారం వరకు చేరుకోకపోవడంతో వంశీ తండ్రి భూపతి మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్ : మరమ్మతులు, చెట్టుకొమ్మల తొలగింపు కారణంగా శనివారం సరఫరాను నిలిపివేస్తున్నట్లు భగాయత్ ఏఈ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. టీవీకాలనీ, గాంధీనగర్, నేతాజీనగర్, అరవిందనగర్, శ్రీరమణపురం, చర్చికాలనీ, శ్రీరామకాలనీ, కేటీఆర్‌నగర్, జనప్రియ అపార్ట్‌మెంట్, జీహెచ్ఎంసీ డంపింగ్‌యార్డు ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ ఉండదు.

అభివృద్ధికి సహకరించాలి

పోచారం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ బి. కొండల్‌రెడ్డి ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. అన్నోజిగూడలో వరంగల్ ప్రధాన రహదారిపై అండర్‌పాస్‌ను కేంద్రం నిధులతో నిర్మించాలని కోరారు. చైర్మన్ తోపాటు కౌన్సిలర్ మహేశ్ పాల్గొన్నారు.

- ఘట్‌కేసర్

సదుపాయాలు కల్పిస్తాం

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అల్వాల్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాంనగర్ కాలనీలో పాదయాత్రచేసి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈఈ రజిత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

- మల్కాజిగిరి

డీఈఎల్ ఈడీ, డీపీఎస్ఈ పరీక్షల ఫీజు గడువు 25

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 12: డీఈఎల్ ఈడీ (డిప్లమా ఇన్ ఎలిమంటరీ ఎడ్యూకేషన్), డీపీఎస్ఈ (డిప్లమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యూకేషన్) రెండో సంవత్సరం అభ్యర్థులు, ఒకసారి ఫెయిల్ అయిన అభ్యర్థులు పరీక్ష ఫీజును ఈ నెల 25 వరకు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి తెలిపారు. రూ.50ల అపరాధ రుసుంతో ఆగస్టు 1 వరకు చెల్లించవచ్చన్నారు. వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్‌కు గాని, కార్యాలయ వెబ్‌సైట్ www.bse.telangana.gov.inలో గాని సంప్రదించాలని ఆమె సూచించారు.

ప్రశాంతంగా టీజీ సీపీజీఈటీ

2024 పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ, : రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల పరిధిలో అన్ని పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే టీజీ సీపీజీ ఈటీ – 2024 పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. 6న ప్రారంభమైన పరీక్షలు 16 వరకు జరుగనున్నట్లు కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. పరీక్షలు శుక్రవారం ఆరు సబ్జెక్టులకు నిర్వహించినట్లు చెప్పారు. 18,411 మంది దరఖాస్తు చేసుకోగా, మొత్తం 16,542 మంది హాజరయ్యారని, హాజరు శాతం 89.84గా నమోదైందని పేర్కొన్నారు.

వైఎమ్‌సీఏ ఫిజికల్

డైరెక్టర్‌గా జార్జ్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ ఎజినె జార్జ్ నియమితులయ్యారు. శుక్రవారం సమావేశమైన వైఎంసీఏ బోర్డు డైరెక్టర్లు జార్జ్ ఎంపికపై తుది నిర్ణయం తీసుకున్నారు. బాస్కెట్ బాల్ క్రీడలో జార్జ్‌కు సుదీర్ఘ అనుభవముంది. అటు ప్లేయర్‌గా లెక్కకు మిక్కిలి పతకాలు సాధించడంతో పాటు తన శిక్షణలో మెరికల్లాంటి ప్లేయర్లను తీర్చిదిద్దాడు. సికింద్రాబాద్ వైఎంసీఏ ఆధ్వర్యంలో పలు క్రీడల్లో ప్లేయర్లకు శిక్షణ అందించడంలో జార్జ్ కీలకంగా వ్యవహరించారు.

మహిళ హత్య.. భర్తపై అనుమానం

ఉప్పల్, జూలై 12 : న్యూభరత్‌నగర్‌లో శుక్రవారం దారుణం చోటు చేసుకుంది. అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందింది. ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన ప్రదీప్ బోలా, మధుస్మిత(28) భార్యాభర్తలు. వీరు ఉప్పల్ న్యూభరత్‌నగర్‌లో ఒక గదిలో అద్దెకు ఉంటున్నారు. అయితే, తాళం వేసిన ఇంటి గది నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. గదిని పరిశీలించగా.. ఓ సంచిలో మృతదేహం కనిపించింది. ఆమె భర్త కనిపించలేదు. అతడే హత్య చేసి పారిపోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

ఈసీఐఎల్ - మెహిదీపట్నం

నాలుగు మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు

సిటీబ్యూరో, జూలై 12(నమస్తే తెలంగాణ) : ఈసీఐఎల్ నుంచి మెహిదీపట్నం (రూట్ నంబర్ 16హెచ్ / 49ఎం) మార్గం లో నాలుగు మెట్రో ఎక్స్‌ప్రెస్‌లను ప్రారంభిస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసీఐఎల్ నుంచి మొదటి బస్సు ఉదయం 7 గంటల నుంచి అందుబాటులో ఉంటుందని మెహిదీపట్నం నుంచి ఉదయం 8:30గంటలకు అందుబాటులో ఉంటుందని చెప్పారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఉప్పల్, జూలై 12 : ఉప్పల్‌లోని టీఎక్స్ హాస్పిటల్స్‌లో అరుదైన శస్త్రచికిత్సను చేశారు. హిరాయామా తో రోగికి విజయవంగా సర్జరీ చేశారు. డాక్టర్ నరేశ్ కుమార్ గజ్జాల నేతృత్వంలో చికిత్సను అందించారు. చేతులు, మణికట్టు కండరాల బలహీనతలను కలిగించే విధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.శ్రీకాంత్ వొడ్నాలా పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆషాడి శోభాయాత్ర

శామీర్‌పేట, జూలై 12 : మూడుచింతపల్లి మండలంలో శుక్రవారం 93వ ఆషాడి శోభాయాత్రను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కేశ్వాపూర్ దుర్గాదేవి ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్రను ఉద్దెమర్రి, మూడుచింతలపల్లి, లక్ష్మాపూర్ మీదుగా శతకోటి హరే రామా హరే కృష్ణ భక్త భజన బృందం నిర్వహించారు. యాత్రలో మెదక్, నల్లగొండ, మేడ్చల్ జిల్లాలకు చెందిన భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. భవానంద స్వామి పాదులకు హారతులిచ్చారు. పాండురంగ ఆశ్రమంలో భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

శ్రీవారాహిదేవి ద్వితీయ

నవరాత్రి మహోత్సవాలు

కాప్రా, జూలై 12 : హెచ్‌బీ కాలనీ తిరుమలనగర్ శ్రీ పోచమ్మ ముత్యాలమ్మ దేవస్థానంలో శ్రీవారాహి దేవి ద్వితీయ నవరాత్రి మహోత్సవములు కొనసాగుతున్నవి. శుక్రవారం చండా వారాహిదేవి అవతారంలో ఉన్న అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బ్రహ్మాచారి, కాలనీ అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, ఆలయకమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపడుతాం

చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. నాగార్జున నగర్ కాలనీలోని రోడ్డు నం.3లో ఏఈ కీర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌లతో కలిసి కార్పొరేటర్ పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

- చర్లపల్లి

శ్మశానవాటిక పనులు పూర్తిచేయాలి

రెడ్డి, మున్నూరుకాపు శ్మశానవాటిక పునర్నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులను శుక్రవారం ఉప్పల్ గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు పరిశీలించారు. త్వరగా పనులు పూర్తిచేసేవిధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో దుబ్బా నర్సింహారెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి, మేకల హన్మంతరెడ్డి, గోనె అర్జున్‌రెడ్డి, శామీర్‌పేట ధర్మారెడ్డి, గోనె ప్రభాకర్‌రెడ్డి, యాదిరెడ్డి, అంజిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, రాజు, చంద్రశేఖర్, రాము, హనుమంతు, శ్రీనివాస్, మండువ శ్రీశైలం పాల్గొన్నారు.

- ఉప్పల్

సైబర్ నేరాలపై అవగాహన

నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని హబ్సిగూడ శ్రీమేధ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. నాచారం సీఐ జి.రుద్వీర్‌కుమార్ మాట్లాడుతూ.. వ్యసనాలకు అలవాటు పడవద్దని, సైబర్ క్రైమ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌పై ఎలాంటి సమాచారం తెలిసిన పోలీసులకు తెలుపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై బి.వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

- ఉప్పల్